క్లుప్తంగా

జోనల్ ఆర్గనైజేషన్ సెక్రటరీగా యాదగిరి


కురిమిళ్ల యాదగిరి

కట్టంగూర్ : దక్షిణ మధ్య రైల్వే కార్మిక సంఘ్ జోనల్ ఆర్గనైజేషన్ సెక్రటరీగా మండలంలోని ఈదులూరు గ్రామానికి చెందిన రైల్వే ఉద్యోగి కురిమిళ్ల యాదగిరి ఎన్నిక య్యారు. ఇటీవల నాందేడ్‌లో జరిగిన దక్షిణ మధ్య రైల్వే కార్మిక్ సంఘ్ 32వ జనరల్ కౌన్సిల్ సమావేశంలో యాదగిరి ఎంపికైనట్లు భారతీయ రైల్వే మజ్దూర్ సంఘ్ ప్రకటించింది.

శివాలయంలో అన్నదానం

మర్రిగూడ : మండలంలోని రాంరెడ్డిపల్లి శివాలయంలో సోమవారం గతంలో అయ్యప్ప మాల ధరించినవారు గ్రామంలోని భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

మన అమ్మ మన సారె


అమ్మవారి సారె ఒడి బియ్యంతో మహిళలు

నకిరేకల్ : పట్టణంలో మన అమ్మ మన సారె ఒడి బియ్యం కార్యక్రమాన్ని సోమవారం మహిళలు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక శ్రీ కనకదుర్గ ఆలయ చైర్‌పర్సన్ బ్రహ్మదేవర పద్మావతి ఇంటి నుంచి అమ్మ వారి సారె ఒడి బియ్యాన్ని మహిళలు తీసుకెళ్లి వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలోని అమ్మవారికి సమర్పించారు. కార్యక్రమంలో సారె కమిటీ అధ్యక్షురాలు రావిరాల కవిత, ప్రతినిధులు చల్ల రమాదేవి, మూడుదుడ్ల వెంకటలక్ష్మీ, బ్రహ్మదేవర హర్షిని, గర్రె ఝాన్సీ, అలువాల ధనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు ఉద్యమిస్తాం

గట్టుప్పల్ : అంతంపేట గ్రామంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేంత వరకు ఉద్యమిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. సోమవారం గట్టుప్పల్ మండల పరిధిలోని అంతంపేట గ్రామంలో రైతు వేదిక వద్ద అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అంతంపేట గ్రామంలో నిరుపేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చారని, భూమి వద్దకు లబ్ధిదారులు వెళితే అధికారులు అడ్డగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, సైదులు, ఈరటి వెంకటయ్య, మాదగోని కోటమ్మ, తండా సత్తమ్మ, చొప్పరి లక్ష్మమ్మ, సురిగి నర్సమ్మ, మల్లయ్య, దాసరి యాదయ్య, కృష్ణయ్య, సురిగి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత


ఆర్థిక సహాయం అందజేస్తున్న భాస్కర్

గట్టుప్పల్ : మండలంలోని తేరట్‌పల్లి గ్రామంలో సోమవారం గ్రామానికి చెందిన భూలక్ష్మి కూతురు వివాహానికి ఈఎల్‌వీ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ రూ.50 ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మలిగె శ్రీశైలం, బొట్టు శివ, వరిగెల ధర్మయ్య, వెంకటయ్య, తలారి సాయిలు, బరిగెల రవి తదితరులు ఉన్నారు.

'కామినేని' ఆధ్వర్యంలో వైద్య శిబిరం


రోగులను పరీక్షిస్తున్న వైద్య బృందం

మర్రిగూడ : హైదరాబాద్ ఎల్బీనగర్‌లోని కామినేని ఆస్పత్రి ఆధ్వర్యంలో సోమవారం మర్రిగూడ మండలంలోని తమ్మడపల్లిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు గ్రామంలోని పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు వరుణ్, సిబ్బంది మరీనా, మెరీన్‌లు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

మర్రిగూడ : ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. సోమవారం మండలంలోని శివన్నగూడ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనుగోలు కేంద్రానికి రైతులు ధాన్యం తీసుకొచ్చి నాలుగు రోజులు అవుతున్నా ఇప్పటివరకు నిర్వాహకులు కాంటాలు వేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో జెర్రిపోతుల ధనుంజయ, మైల సత్తయ్య, రామలింగాచారి, ఈరటి వెంకటయ్య, గండగోని నరసింహ, బొజ్జమ్మ, జంగయ్య, యాదయ్య, పంగ రాములమ్మ పాల్గొన్నారు.

రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌కు నివాళి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని సోమవారం నల్లగొండ పట్టణంతోపాటు నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. –సాక్షి నెట్‌వర్క్


నకిరేకల్ : అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం


నల్లగొండ : నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు


శాలిగౌరారం: నివాళులర్పిస్తున్న నాయకులు


నల్లగొండ : అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి


నల్లగొండ : అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు


అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాదిగ జేఏసీ విద్యార్థి సంఘం నాయకులు


నల్లగొండ : టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో..


ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయంలో..


నల్లగొండ : నివాళులర్పిస్తున్న అదనపు ఎస్పీ, ఆర్డీఓ, డీఎస్పీ


మునుగోడు: అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో..


నల్లగొండ టౌన్ : నివాళులర్పిస్తున్న డీఎంహెచ్‌ఓ శ్రీనివాస్


గట్టుప్పల్ ఎంపీడీఓ కార్యాలయంలో..


నల్లగొండ : నివాళులర్పిస్తున్న టీఎన్‌జీఓ నాయకులు


నివాళులర్పిస్తున్న తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగులు


నల్లగొండ: నివాళులర్పిస్తున్న బాషపాక చంద్రశేఖర్ తదితరులు


నార్కట్‌పల్లి: అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


కేతేపల్లి : పూలమాల వేస్తున్న కాంగ్రెస్ నాయకులు


తిప్పర్తి : అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న తహసీల్దార్


కనగల్ మండల కేంద్రంలో నివాళులర్పిస్తున్న నాయకులు


చండూరు : నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ యాదగిరి, సిబ్బంది


చిట్యాల : నివాళులర్పిస్తున్న నాయకులు

దెబ్బతిన్న తోటల పరిశీలన


తోటను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నేతలు

నకిరేకల్ : మండలంలోని టేకులగూడెం, వల్లాభాపురం గ్రామాల్లో ఈదురు గాలులతో నష్టపోయిన నిమ్మ తోటలను సోమవారం టీ పీసీసీ మేనిఫెస్టో కమిటీ మెంబర్ చామల శ్రీనివాస్, నకిరేకల్ మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితా శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నకిరేకంటి ఏసుపాదం పరిశీలించారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లింగాల మల్లీశ్వరి వెంకన్న, నాయకులు యాసా కరుణాకర్‌రెడ్డి, బ్రహ్మదేవర రమేష్, నయీం, మల్లారెడ్డి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి


మాట్లాడుతున్న జడ్జి మంజుల సూర్యవార్

నకిరేకల్ : చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని నకిరేకల్ సీనియర్ సివిల్ జడ్జి మంజుల సూర్యవర్ అన్నారు. నకిరేకల్ మండలం మంగళపల్లిలో న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆమె పాల్గొని భారత రాజ్యాంగంలోని చట్టాలపై వివరించారు. హక్కులతోపాటు మన బాధ్యతలను కూడా గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ప్రకాష్‌రావు, అక్కెనపల్లి వీరస్వామి, వంగూరి వెంకన్న, మదన్‌మోహన్ పాల్గొన్నారు.

ఆలయ పునఃనిర్మాణానికి శంకుస్థాపన


వేడుకల్లో పాల్గొన్న అర్చకులు, భక్తులు

గట్టుప్పల్ : మండల కేంద్రంలో ప్రముఖ ప్రాచీన దేవస్థానం శివ భక్త మార్కండేయ స్వామి ఆలయ పునఃనిర్మాణానికి సోమవారం శంకుస్థాపన కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఉదయం గణపతి పూజ, స్వస్తివాచకం, వాస్తు పూజ నవగ్రహ పూజ, హోమాలను కీసర గుట్ట ఆగమ శాఖ ప్రధాన అధ్యాపకులు బ్రహ్మశ్రీ గణపతి శర్మ, బ్రహ్మశ్రీ మాడ పాపయ్య శర్మ, పురాణ మఠం శివానందం, మాడ సుధాకర్ శర్మ, మాడ వెంకటరమణ శర్మ, మఠం విద్యాసాగర్, పాల పవన్ శర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా వేదమంత్రాలు నడుమ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

గడువు పెంచాలి

మునుగోడు: రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకునే గడువు పెంచాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఆన్‌లైన్ సర్వర్ సమస్య కారణంగా అనేక మంది దరఖాస్తు చేసులేకపోతున్నారని అన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషిచేయాలి


మర్రిగూడ : తమ్మడపల్లిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

కట్టంగూర్ : అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. డా. బీఆర్ అంబేడ్కర్ జయంతిని సోమవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్‌నగర్‌లో నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, బీఆర్ఎస్, బీజేపీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు, పూజర్ల శంభయ్య, మాజీ జెడ్పీటీసీలు సుంకరబోయిన నర్సింహ, మాద యాదగిరి, శ్యామల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, రెడ్డిపల్లి సాగర్, మేడి ఇద్దయ్య, మర్రి రాజు ఉన్నారు.

ప్రపంచం గర్వించదగ్గ మేధావి అంబేడ్కర్

మర్రిగూడ : ప్రపంచం గర్వించదగ్గ మేధావి బీఆర్.అంబేడ్కర్ అని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. సోమవారం అంబేడ్కర్ జయంతిని మండల కేంద్రంతోపాటు తమ్మడపల్లి, శివన్నగూడ, సరంపేట, ఇందుర్తి గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. తమ్మడపల్లి గ్రామంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. అనంతరం గ్రామంలో శ్రీ అలివేలుమంగ వేంకటేశ్వరస్వామి రథోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఈదుల భిక్షంరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బూడిద సురేష్, కార్యవర్గ సభ్యులు ఆకుల రఘుమయ్య, కొన్రెడ్డి గిరి, బుర్ర శేఖర్, చల్లం పాండురంగారావు, ఇస్కిల్ల మహేందర్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా తమ్మడపల్లిలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీఅలివేలుమంగ వేంకటేశ్వర స్వామి రథోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు మెండు మోహన్‌రెడ్డి, గండికోట రాజమణిహరికృష్ణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం


రథాన్ని లాగుతున్న భక్తులు

మర్రిగూడ : మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో శ్రీ అలివేలుమంగ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రథోత్సవం వైభవంగా నిర్వహించారు. భక్తులు, సమీప గ్రామాల ప్రజలు రథోత్సవంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి వేర్వేరుగా రథోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వేడుకల్లో మాజీ ఎంపీపీ గండికోట రాజమణిహరికృష్ణ, మాజీ సర్పంచ్‌లు కొట్టం మాధవిరమేష్, అయిలి లక్ష్మీనరసింహ, మేకల జగన్‌రెడ్డి, ఇరగోని వెంకటరమణ, కొండా గోవింద్‌రెడ్డి, కొట్టం శివయాదవ్, కొట్టం శ్రీనివాస్, మేకల గోవర్ధన్‌రెడ్డి, అబ్దుల్ రజాక్, యాదగిరి, చేపోజు బుచ్చయ్య, వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

కట్టంగూర్ : ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా పోరుబాట పాదయాత్ర 3వ రోజు సోమవారం మండలంలోని పరడ, కల్మెర, దుగినవెల్లి, ముప్పిడిగూడెం, ఎరసానిగూడెం, పామనగుండ్ల, ఇస్మాయిల్‌పల్లి గ్రామాల్లో జరిగింది. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. పేదలకు ఇళ్లు, రేషన్‌కార్డులు, పింఛన్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, చిలుముల రామస్వామి, మురారి మోహన్, జాల రమేష్, గర్ధ సతీష్, గడగోజు రవీంద్రాచారి, జాల ఆంజనేయులు, చిలుకూరి సైదులు, దండెంపల్లి సత్తయ్య, కట్ట బక్కయ్య, గుడుగుంట్ల రామకృష్ణ, గోపి ఉన్నారు.

ప్రజలకు నాణ్యమైన భోజనం అందించాలి

- ఎమ్మెల్సీ శంకర్‌నాయక్


రాఘవేంద్ర హోటల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ శంకర్‌నాయక్

నల్లగొండ: ప్రజలకు నాణ్యమైన భోజనం అందించాలని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. సోమవారం నల్లగొండ పట్టణంలోని హైదరాబాదు రోడ్‌లో తిరుమల థియేటర్ సమీపంలో ఏర్పాటు చేసిన రాఘవేంద్ర ప్యూర్ వెజిటేరియన్ హోటల్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాఘవేంద్ర హోటల్ అంటే తెలంగాణ రాష్ట్రంతోపాటు ఇతర రాష్ట్రాల్లో ఒక బ్రాండ్ అని కొనియాడారు. అన్ని రకాల అల్పాహారాలతోపాటు టీ, కాఫీ, భోజనం, జ్యూస్ అందించడం అభినందనీయమన్నారు. అనంతరం హోటల్‌లో అల్పాహారం తిని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, గుమ్మల మోహన్‌రెడ్డిలను హోటల్ యజమాని దుగ్యాల సృజన్‌కుమార్ శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, ఆలకుంట్ల నాగరత్నం రాజు, నందకిశోర్, ప్రదీప్‌నాయక్, కేసాని వేణుగోపాల్ రెడ్డి, అనిల్ పాల్గొన్నారు.

అన్ని దానాల్లో రక్తదానం గొప్పది


చిట్యాల : రక్తదాన శిబిరంలో పాల్గొన్న సీఐ నాగరాజు

నల్లగొండ: అంబేడ్కర్ జయంతి సందర్భంగా స్నేహ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండ పట్టణంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శివరాంరెడ్డి, స్నేహ క్లబ్ అధ్యక్షురాలు సరళ యాస పాల్గొని మాట్లాడుతూ అన్ని దానాల కంటే రక్తదానం గొప్పదన్నారు. ఆపదలో ఉన్నవారికి రక్తం అందించి ప్రాణాలు కాపాడాలన్నారు. ఈ శిబిరంలో 50 మంది రక్తదాతలు పాల్గొన్నారు. కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డి, చందన్‌కుమార్ పాల్గొన్నారు.

చిట్యాల: యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని నార్కట్‌పల్లి సీఐ కె.నాగరాజు అన్నారు. సోమవారం చిట్యాలలో అంబేడ్కర్ జయంతి సందర్భంగా యువజన సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన యువకులకు శిబిరం నిర్వాహకులు లక్ష రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో యువజన సంఘాల జిల్లా బాధ్యుడు గుండెబోయిన సైదులుయాదవ్, కొల్లోజు శ్రీకాంత్, ఆసరా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ, ఆగు అశోక్, సత్యనారాయణ, శివసాయి, మధు, చారి పాల్గొన్నారు.

భూ భారతి ప్రారంభోత్సవాన్ని వీక్షించిన అధికారులు, రైతులు

మర్రిగూడ : భూ భారతి ప్రారంభోత్సవ ప్రత్యక్ష ప్రసారాన్ని మర్రిగూడ రైతు వేదికలో సోమవారం అధికారులు, రైతులు వీక్షించారు. కార్యక్రమంలో మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్‌యాదవ్, ఏఓ సాహస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ మేతరి యాదయ్య, మాజీ ఎంపీపీ వెంకటంపేట బాలయ్య, ఏఈఓలు విజయ్‌కుమార్, శ్రీలత, సుజాత, రాధిక, నాగస్వాతి, పగడాల లింగయ్య, కొండలు తదితరులు పాల్గొన్నారు.

తిప్పర్తి : ప్రభుత్వం ధరణి స్థానంలో తీసుకొచ్చిన భూ భారతి ప్రారంభోత్సవ ప్రత్యక్ష ప్రసారాన్ని జేడీఏ శ్రవణ్‌కుమార్ రైతులతో కలిసి తిప్పర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ జూకురి రమేష్, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, ఏఓ సన్నిరాజు, రైతులు పాల్గొన్నారు.